# తీర్పు

కొట్రగడ్డ రాజబాపయ్య




దేవుని మీద ప్రమాణం చేసి అంతా నిజమే చెబుతాను. అబద్ధం చెప్పను.

"పేరు?"

"పరిమళ"

"నీకు సుబ్బారావు తెలుసా?"

"తెలుసు"

"ఎలా?"

"అతను నాన్నగారి ఆఫీసులో గుమాస్తా. చిన్న చిన్న పనులు చూడటానికి అప్పుడప్పుడూ యింటికి వస్తుంటాడు."

"అంతకు మించి పరిచయం లేదంటారు!" ఎగతాళి ధ్వనించింది లాయరు గారి గొంతులో.

"అంటే మీ వుద్దేశం" బోనులో నుంచున్న పరిమళ కొంచెం కోపంగానే అరిచింది.

"మీరిద్దరూ ప్రేమించుకున్నారని, పెళ్ళాడబోతున్నారని ప్రజల్లో ఒక వదంతి వుంది. దానికి మీ సమాధానం కావాలి."

"అబద్ధం. నేను అతన్ని ఏనాడూ ప్రేమించలేదు. అతనే నన్ను గాఢంగా

---

**ప్రేమ వన్‌సైడ్ స్టోరీ అయితే ప్రేమించబడని ప్రేమికుడు ప్రేమించిన స్త్రీని చేతులారా లేకుండా చేయాలని చూస్తాడా? అటువంటి ప్రేమని ఆలస్యంగానైనా గుర్తించడంలో ఔచిత్యం?**

---

ప్రేమించానంటూ ఎన్నోసార్లు వెంటబడ్డాడు. నేను మాత్రం సమ్మతించలేదు." ఏమాత్రం జంకు లేకుండా తెగేసి చెప్పింది పరిమళ సంకెళ్ళతో వున్న సుబ్బారావు వేపు అసహ్యంగా చూస్తూ.

"ఆ రోజు ఏం జరిగిందో వివరంగా చెప్పగలరా?"

"శుక్రవారం రోజు. నేను తలంటి పోసుకుని జుట్టు ఆరబెట్టుకుంటున్నాను. అంతలో సుబ్బారావు వచ్చి వేంకటేశ్వరస్వామి వారి ప్రసాదం తీసుకోండంటూ నాలుగు కొబ్బరి ముక్కలు, రెండు అరటిపండు ముక్కలు పెట్టాడు గుళ్ళోకి వెళ్ళి వస్తున్నానని చెప్పి. నాకా దేవుడంటే ఇష్టం అని అతనికి తెలుసు. నేను కళ్ళకద్దుకుని ప్రసాదం నోట్లో వేసుకోగానే చేదుగా అరోచకం వాసన వచ్చింది. వాంతి అయ్యేట్లనిపించినా ఆ స్వామిమీదుండే భక్తితో ఎలాగో మింగేశాను."

"ఆ తర్వాత ఏమయింది?"

"వెళ్ళొస్తానని చెప్పి వెళ్ళిపోయాడు అతను. కొంచెం సేపటికి నాకు మగతగా

అనిపించి కళ్ళు చీకట్లు కమ్ముకొన్నట్లయ్యింది. ఆ పైన ఏం జరిగిందీ హాస్పిటల్లో కోలుకుని మూడు రోజులకు స్పృహ వచ్చే వరకూ నాకు తెలీదు."

"అంటే విషప్రయోగం జరిగిందంటారా?"

"అవును, ముమ్మాటికీ. డాక్టర్ల రిపోర్టే యిందుకు నిదర్శనం."

"ఇక మీరు వెళ్ళొచ్చు"

"థాంక్స్"

* * *


మాసిపోయిన గడ్డంతో, పీక్కుపోయిన కళ్ళతో శూన్యంలోకి చూస్తూ బోనులో నిలబడ్డాడు సుబ్బారావు. బేడీలు వేసిన చేతులు ముందుకు చాపుకుని వాళ్ళు చెప్పినట్టుగానే ప్రమాణం చేశాడు.

"నీ పేరు?"

"కె. సుబ్బారావు."


# అమృతాంజన్

## తలనొప్పులకు జలుబులకు బెణుకులకు ఇంటింటా ఉండవలసిన దివ్యౌషధము



"నీకు పరిమళ తెలుసా?"

"తెలుసు, ఆ ఆఫీసరు రఘునాథరావు గారమ్మాయి."

'నీపరిచయం అంతవరకేపరిమితమా?'

"..... ..... ....."

మళ్ళీ అదే ప్రశ్న అడిగాడు లాయరు గారు రెట్టిస్తూ.

"ఆ అమ్మాయిని నేను ప్రేమించాను." నీళ్ళు నిండిన కళ్ళతో ప్రేక్షకులలో కూర్చున్న పరిమళవంక చూశాడు సుబ్బారావు.

"పెళ్ళికూడా చేసుకుందా మనుకున్నావా, ప్రేమవరకేనా?" లాయరు గొంతులో వ్యంగ్యం.

"అనుకున్నాను. ఆమె కనికరించి వుంటే" విరక్తిగా నవ్వాడు.

"కాని నక్కకు, నాకలోకానికి అన్నట్టు మా అంతస్తులు.కులాలు వేరు. యిది సాధ్య పడుతుందని ఎన్నడూ నే ననుకోలేదు. అయినా ఆమెపై నాకుగల ప్రేమను అదుపులో వుంచుకుని నిగ్రహించుకోలేక పోయాను. ఒకటి రెండుసార్లు బయటపడి పరాభవం కూడా పొందాను."

"ఆ ద్వేషంతోనే ఆ అమ్మాయిమీద హత్యా ప్రయత్నం చేశావు నీకు లొంగ లేదని, అవునా? నీ మీద హత్యా, ఆత్మ హత్య రెండు నేరాలు మోపబడివున్నాయి వాటికి నీ సంజాయిషీ...."

"అందని పండని తెలిసి కూడా ఆమె మీద ఆశలు పెంచుకున్నాను. కూడదను కుంటూనే ఆమెను నా సరసన ఊహించు కుంటూ తీయని మధుర స్వప్నాలతో కాలం గడిపాను. పరిమళకు ఈ మధ్య పెళ్ళి ప్రయత్నాలు జరుగుతున్న సంగతి నాకు తెలుసు. నాకు దక్కని పరిమళ, నన్ను కాదని తిరస్కరించిన పరిమళ ఇంకొకరి సొత్తు కావటం ఉడుకు రక్తం ప్రవహిస్తున్న నేను సహించలేక పోయాను. ఆమె మరొకరి బాహువుల్లో బంధింపబడి స్వర్గ సుఖాలలో తేలియాడ బోతోందన్న లీలామాత్రపు ఊహకే నేను నరకయాతన అనుభవించాను.అందుకే ఆమె ద్వారా నేను పొందలేని అనుభూతులు మరెవ్వరి సొంతం కాకూడదనే ఆమెను ఎటూ అందుకోలేని నేను చివరి ప్రయత్నంగా, ఆమెను శాశ్వతంగా లేకుండా చెయ్యాలని ప్రసాదం పేరుతో విషం కలిపి ఇచ్చాను." సుబ్బారావు నిర్భయంగా చెబుతున్న తీరులో అసత్యం లేశమంత కూడా ధ్వనించలేదు.

తనకు తానుగానే అన్నీ చెప్పుకుంటున్న ముద్దాయిని యింకా మెలికెలు మెలికెలుపెట్టి అడిగే అవసరం లేక పోయింది లాయరుగారికి.

"ఆ భయంతోనే చట్టానికి లొంగిపోవలసి వస్తుందని ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్నావు.అవునా?" కళ్ళలోకి సూటిగా చూస్తూ అడిగాడు లాయరుగారు.

సుబ్బారావు నిర్లక్ష్యంగా చూశాడు. "అలా భావించివుంటే యివన్నీ నేనుగా చెప్పేవాడినేగాను. ఆమెలేని నా బ్రతుకు నిరర్థక మనుకున్నాను. అంతాచెప్పే మరో లోకమంటూ వుంటే అక్కడేనా ఆమెను హాయిగా కలుసుకోవచ్చని, యిల్లు చేరుకోగానే అదే ప్రసాదాన్ని నేనూ తిన్నాను. విధి వక్రించి నా రెండు ప్రయత్నాలు విఫలమయి ప్రపంచానికి జవాబు చెప్పవలసిన రోజొచ్చింది నాకు. కనీసం ఆమె అయినా మరణించి వుంటే నా మనసుకు కొంచెమేనా ఊరట కలిగేది. ఎలాటి శిక్షనైనా సంతోషంగా అనుభవించేవాడిని" సుబ్బారావు ఈ సారి మాత్రం తలొంచుకుని భుజాలకు కళ్ళు తుడుచుకున్నాడు.

"కారణమేదయినా, ఆత్మ హత్య కూడా నేరమేకదా?"

"కావచ్చు! ఎలాంటి కఠినమైన శిక్షయినా పరిమళ లేని జీవితంకన్నా బాధాకరమైనదికాదు నాకు. అందుకు నేనుసిద్ధమే."

"నీ తరపున వాదించటానికి ఎవరైనా వున్నారా?"ముగింపుగా అడిగాడు లాయరు.

"అవసరంలేదు."

జడ్జిగారు కొంచెంసేపు కాయితాలలో ఏవేవో రాసుకుని తీర్పు మర్నాటికివాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

కాని అప్పటికే ప్రేక్షకులలో కూర్చుని యిదంతా తిలకించిన పరిమళ ఒక తీర్మానానికి వచ్చేసింది. చివాలున లేచి, చెయ్యి పట్టుకుని ఆపుతున్న తండ్రిని విదిలించుకుని వెంటనేసంకెళ్ళతో పోలీసుల మధ్యగా నడిచి వెళుతున్న సుబ్బారావుకి ఎదురుగా వెళ్ళి నిలబడింది.

"నన్ను క్షమించండి. మిమ్మల్ని అర్థం చేసుకోలేకపోయాను. ఇప్పుడు మిమ్మల్ని మనసారా ప్రేమించుతున్నానని చెప్పటానికి గర్వపడుతున్నాను. జీవితంలో మిమ్మల్ని తప్ప యిక ఎవరినీ పెళ్ళాడలేను. ఎంతకాలమైనా మీ శిక్ష పూర్తయ్యే వరకూ ఎదురు చూస్తూ వుంటాను. గబగబ తన వేలికివున్న వుంగరం తీసి సుబ్బారావు చిటికిన వేలుకి తొడిగింది పరిమళ.

అంతకుమించి తన నిర్ణయం ఎలా వ్యక్తం చెయ్యాలో అర్థం కాలేదామెకి ఆ స్వల్ప వ్యవధిలో.

సుబ్బారావు క్షణంసేపు నిశ్చేష్టుడే అయ్యాడు. 'పరిమళా!' అన్నాడు మెరిసే కళ్ళతో. ఆ సంతోషంలో అతనికి అంతకు మించి నోట మాట రాలేదు.

దోషిలా పోలీసుల వెంట మాటిమాటికి వెనక్కు తిరిగి చూస్తూ నడచి వెళుతున్న సుబ్బారావుని నీళ్ళు నిండిన కళ్ళతో చూస్తూ అలానే ప్రతిమలా నిలబడిపోయింది పరిమళ.

★


## గొప్ప అవకాశం

మొత్తం 46 గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 10 | 15 | 8 | 13 |
| 19 | 4 | 17 | 6 |
| 12 | 11 | 14 | 9 |
| 5 | 16 | 7 | 18 |

(ట్రాన్సిస్టర్ల ప్రచారం కొరకు అమ్మకమునకు చేయు పథకం)

**మొదటి బహుమతి:** మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. **రెండవ బహుమతి:** పై మూడు అడ్డ వరుసలలో సరియైనది అయినచో అయిదు వందలు నగదు. **మూడవ బహుమతి:** (200)లేక అందరు ఎంట్రీదారులకు ఎక్కడైన ఏ అంకైన సరియైనది అయినచో సోని 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు ధర : 270/-లో సగం ధర. **నిబంధనలు:** దిగువ వీయబడినవి జాగ్రత్తగా చూడండి. 1. ఖాళీ కాగితముపై 5 నుండి 20 వరకుగల అంకెలను ఉపయోగించి ఎటు కూడినా మొత్త 50 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డు సొల్యూషన్ మా కార్యాలయమునందుంచబడినది. అవి ఎమ్. డి. చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు ఈ సీల్డు సొల్యూషన్ తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేని యెడల మొదటి, రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందిన వారు పోస్టేజి ఖర్చులు మొదలయినవి చెల్లించాలి. 5. మూడవ బహుమతి గెలుపొందినవారికి నగదు బహుమతులుండవు. 6. ఫలితము మరియు స్టేషనరీ కొరకు 45 పైసల స్టాంపులు పంపండి. 7. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 8 లావాదేవీలు ఆలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే.

ముగింపు తేదీ : 24-2-77 ఫలితం : 26-2-77

MAYUR TRADERS (AJW-50) Jaiganj, ALIGARH-30.